ఫలించిన ప్రేమకథ

యమ్. ఐ. కృష్ణన్

జరక్కూడనిది జరిగిపోయింది.

ఒకానొక రాంబాబును గాఢంగా ప్రేమించేసి, ఆ ప్రేమ పెళ్ళిదాకా వెళ్ళకముందే, అమాయకంగా అతగాడడిగినవన్నీ ఇచ్చేసిందొక అమ్మాయి.

ఆ అమ్మాయి పేరు రాధ.

పెళ్ళి అనే నిచ్చెన ఎక్కకుండానే అబ్బాయికి అమ్మాయి నుండి ఆశించింది అందిపోవడంతో, అతగాడి వైఖరిలో మార్పొచ్చింది. అమ్మాయంచే మోజుచచ్చింది, ఫలితంగా అమ్మాయిచుట్టూ ప్రదక్షిణాలు మానేశాడు అబ్బాయి. అబ్బాయి చుట్టూ ప ద క్షి ణా లు ప్రారంభించింది అమ్మాయి.

అలాగని సినిమాల్లోలాగా లేక కథల్లోలాగా ఆ అమ్మాయికి తకీమని కడుపొచ్చేసి కాళ్ళా వేళ్ళాపడడానికి ఆ అబ్బాయి చుట్టూ తిరుగుతోంది గావల్ననుకుంటే- అది పొరపాటు: ఆ అమ్మాయికి కడుపూగాలేదు, కాకరకాయా రాలేదు.

మరి... జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటికి కొంపేంమునగలేదు అదే పదివేలని చెంపలేసుకొని గమ్మున కూర్చోక అమ్మాయి అబ్బాయి చుట్టూ ప్రదక్షిణాలు చేనికయ్యా? ఇద్దిలేకనా? అంటే-

రాధ రాంబాబును కేవలం గాఢంగామాత్రమే ప్రేమించలేదు. మనస్ఫూర్తిగా ప్రేమించింది. ఇంకా ప్రేమిస్తూనే వుంది- అందుచేతనే అతగాడి వైఖరిలోని మార్పును గుర్తించి కూడా రోషపడకుండా, ఆత్మాభిమానాన్ని చంపుకొని అతడి చుట్టూ తిరుగాడుతోంది.

అందని ద్రాక్షలు పుల్లన. ద్రాక్షల విషయంలోనూ మరెన్నో విషయాల్లోనూ అది నూటికి నూరుపాళ్ళూనిజం. కాని ఆడదాని విషయంలో మాత్రం ఆడది మగవాడికి అందినంతవరకే తియ్యన: అఫ్‌కోర్స్.... ఈ సూత్రం మగజాతికింతటికీ వర్తించకపోవచ్చునేమోగాని మెజారిటీఆఫ్ మగవాళ్ళకు వర్తిసుందనడంలో మాత్రం సందేహంలేదు. ఆ మెజారిటీ ఆఫ్ మగవాళ్ళలో రాంబాబొకడు.

* * *

"నిన్ను నీ కోసం పార్క్‌లో ఎంతసేపు ఎదురుచూశానో తెలుసా?" రాంబాబు మెడచుట్టూ చేతులల్లుతూ బుంగమూతిపెట్టింది రాధ.

"సారీ రాధా: నువ్వు నాకోసం పార్క్‌లో పడుగాపులు పడుతుంటావని నాకు తెలుసు. రావాలనే అనుకున్నాను. కాని తీరా బయల్దేరబోయే సమయానికి ఫ్రెండొకడొచ్చి పికర్ ప్రోగ్రాం వేశాడు. అవాయిడ్ చెయ్యలేక పోయాను. వెరీ వెరీ సారీ:" దొరికిన చాన్స్‌ని మిస్‌చెయ్యకుండా బుంగమూతి మీద చటుక్కున ముద్దు పెట్టేసుకున్నాడు రాంబాబు.

మురిసిపోలేదు రాధ. ఆ ముద్దుతో ఆమెకు మైకం కమ్ముకొచ్చేయలేదు అదివరకటిలా. అతణ్ణి దూరంగా నెట్టేసి కోపంగా చూసింది. "అవును, నీకోసం పడుగాపులుగాసే దశ కొచ్చేసాన్నేను. అందుకే నీకు బాగా లోకువైపోయాను. అందుకే నీకిప్పుడు నాకన్నా ఫ్రెండు.... ఆఫ్టరాల్ ఒక ఫ్రెండూనూ. వాడి సినిమానూ ఎక్కువైపోయాయి." రాధ కళ్ళలోని కోపాన్ని కన్నీటిపొర కవర్ చేసింది.

అదే.... ఆ బలహీనతే తరతరాలుగా ఆడదానిపై మగవాడికి ఆధిపత్యాన్నిస్తోంది: అది గుర్తించకుండా, దాన్ని జయించకుండా ఆడది ఎంత ఫీలైపెడితే మాత్రం మగవాడితో సమానం కాగలదు?

మగవాడి దౌష్ట్యానికి తాము బలైపోతున్నామన్నది కేవలం ఆడవారి అపోహమాత్రమే. నిజానికి వాళ్ళలోని బలహీనతకే వాళు బలైపోతున్నారు. (ఈ వ్యాఖ్యానం 'విమెన్స్ లిబ్' అంటూ ఆక్రోశించే బాపతు పాఠకురాళ్ళకు కోపాన్ని గనుక కలిగిస్తే- వారి కోపాగ్నిలో వారి కళ్ళెదుటున్న "ఆంధ్రభూమి" బలైపోకుండునుగాక:)

రాధ కళ్ళలోని తడి రాంబాబుకు హుషారు నిచ్చింది. తడబడాల్సిన పని అతడికి లేకుండా పోయింది. "రాధీ: ఏం మాటలవి? నువ్వు నాకు లోకువైపోవడమా?: నీకన్నా ఓ ఫ్రెండూనూ, ఓ సినిమానూ ఎక్కువా నాకు?: ఛఛ:.... ఈ ప్రపంచంలో ఏ ఒక్కటీ చివరికి నా ప్రాణం కూడా నీకన్నా ఎక్కువ కాదు నాకు. ఏదీ? ఒక్కసారి నా కళ్ళలోకి చూసి ఆ మాట మళీ అను"- తిరుబాటునూట దేవుడెరుగు, కళ్ళను పతికాయల్లా విప్పి రాధ కళ్ళలోకి సూటిగా చూశాడు

నల్ల త్రాచులాంటి తన పొడవాటిజడతో రాంబాబు ఆటలాడుకుంటుండగా

భయం భయంగా అంది రాధ "ఏమో రాంబాబూ నాకెందుకో నువ్వు

మారిపోతున్నటనిపిస్తోంది ఒకవేళ నువ్వునాకు దక్కకపోతే" రాధను

పూర్తి చెయ్యనివ్వకుండా చటుక్కున ఆమెనోరుమూసేశాడు రాంబాబు.

అతడూహించినట్టుగానే రాధ కనురెప్పలు వాలిపోయినై ఆ వెనుక కనులు మూసుకు పోయినై మూసుకుపోయిన కళ్ళను ముద్దాడి, చెంపల మీదకు జారిన కన్నీళ్ళను పెదాలతో తుడిచి ఆమెను బిగియారా కౌగిలించుకున్నాడు. అడు చెప్పలేదామె. అతడి గుండెల్లో తలదాచు: ంటూ సన్నగాగొణిగింది.

"అదే నిజమైతే నాకన్నా అదృష్టవంతురాలు ఈ ప్రపంచంలో ఇంకె వ్వరూలేనట్టే రాంబాబూ!" అని.

"ఊఁ అలాగా?" అంటూ నవ్వి నరాంబాబు ఆ మీదట ఆమెనింకేమీ మాట్లాడి నివ్వలేదు.

* * *

"తినగా తినగా గారెలంతటివే చేదై పోయ యట! అలాగ నేను కూడా నీకు చేదై పోయానులా వుండి...."

"అన్నన్నా ఎంతమాట?! అమృతాన్నొలికించే ఈ అధరాలు నీ కొంతమెయుంచగా నువ్వు చేదై పోవడం ఏమిటి? అర్థంలేని మాట?" అంటూ ముందుకొంగారు రాంబాబు.

సంపాదనకు-ఆర్థిక పుష్టికి
200 సంపాదనా మార్గాలు
అంబిడింబోడి పుస్తకాలు
స్టాల్స్‌లో ప్రతి ఇండస్ట్రీస్‌లో వెల 10/- రూ

తక్కువ పెట్టుబడితో భారీ పెట్టుబడితో
కుటీర పరిశ్రమలు, పళ్ళపొడి, సబ్బులు,
యింకులు, కొవ్వొత్తులు లాంటివి
తయారు చేయడం, ముడి సరుకు
దానికి చోట్లు యితర వివరాలు!...

గృహవైద్యం వెల 10/- రూ

1001 జబ్బులు-వాడే మందులు
కషాయాలు, సచిత్రవివరణ. ఇంగ్లీషు
మందులు, మాత్రలు, మేగ్నెట్
చికిత్స, బ్యాటరీ చికిత్స, అత్యవసరాల్లో
తీసుకోవలసిన జాగ్రత్తలు-డాక్టరు
అందు బాటులో లేనివారు,
కుటుంబీకులు విధిగా వుంచుకోవలసిన
పుస్తకం 20/-రూ ముందుగా పంపాలి
వి.పి.పి. పద్ధతి లేదు

జీలకర్ర ప్రచురణలు-విజయనగరం-3

అతడి పెదాలకు తన పెదాలు దొరక్కుండా విసురుగా ముఖం ప్రక్కకు తిప్పేసుకొంది రాధ. "కట్టిపెట్టు నీ బోడి కవిత్వం. నువ్వు నాకు కనిపించి ఇవ్వాళ్టికి పది హేనురోజులైంది. ఇన్నాళ్ళకిప్పుడు దర్శనమిచ్చి కిల్లబొల్లి కవిత్వ మల్లితే కరిగిపోతానునుకుంటున్నావేమో? నేనే మంత వెర్రిదాన్నికాను. బాగా నీపెడుతున్నాను నీ సంగతి. ఈ మధ్య నేనంటే నీకు నిర్లక్ష్యం ఎక్కువైపోయింది. కారణమేమిటో చెప్పు నిన్ను చూడకుండా ఒక్క క్షణమైనా బ్రతకలేను రాధీ అనేవాడివే అలాంటిది ఇప్పుడెందుకిలా మారిపోయావు? చెప్పు... నాలోఏదైనా లోపముంటే సరిదిద్దుకుంటాను."

నవ్వేశాడు రాంబాబు. "పిచ్చి రాధీ; ఎందుకలా అర్థంలేని అనుమానాలతో మనసు పాడు చేసుకుంటావు? నాన్నగారికి బాగోలేదని టెలిగ్రాం వచ్చింది. నీకు చెప్పివెళ్ళడానికి వీలు పడలేదు. ఆయన ఆరోగ్యం కుదుటపడి నేను తిరిగొచ్చేసరికి కాస్త లేటైనమాట నిజమే ననుకో...అంత మాత్రానికే ముందు వెనుక లాలోచించకుండా నాప్రేమను శంకించడమేనా? ఇన్నాళ్లు మన పరిచయంలో యింతేనా నువ్వు నన్నర్థం చేసుకున్నది?"

ఏమనాలో పాలుపోక మౌనంగా వుండిపోయింది రాధ.

అదను కనిపెట్టి రాంబాబు ఆమెను అక్కున

సారీ!

ఓరోజు మధ్యాహ్నం—

'రకరకాల హెయిర్ స్టయిల్స్' అనే పుస్తకాన్ని దగ్గర పెట్టుకుని రకరకాలుగా తల దువ్వుకుని అద్దంలో చూసుకుంటున్నాడు విశ్వం.

ఇంతలో కాలింగ్ బెల్ మ్రోగింది. తలుపు తీశాడు విశ్వం. ఎదురుగా పక్కింటాయన.

చెరిగిపోయిన విశ్వం జుట్టు చూస్తూ "సారీ... మీరు నిద్రపోతుంటే డిస్టర్బ్ చేసినట్టున్నాను... మళ్ళీ కిలుస్తాను" అని వెళ్ళిపోయాడతను.

—గురు (హైదరాబాద్)

జేర్చుకున్నాడు.

నల్లత్రాచులాంటి తన పొడవాటి జడతో రాంబాబు ఆటలాడుకుంటుండగా భయం భయంగా అంది రాధ: "ఏమో రాంబాబూ, నాకెందుకో నువ్వు మారిపోతున్నట్టనిపిస్తోంది. ఒకవేళ నువ్వు నాకు దక్కకపోతే...."—రాధను పూర్తిచెయ్యనివ్వకుండా చటుక్కున ఆమె నోరు మూసేశాడు రాంబాబు.

* * *

పై సంఘటవల్లాంటివి అనేకం జరిగాక, కథ ఓ కొలిక్కొచ్చిందో నాడు.

"రాంబాబూ!"

"ఏమిటి రాధీ?" అన్నాడు రాంబాబు రాధ చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

"చదువు పూర్తవ్వాలన్న నెపంతో ఇన్నాళ్లూ మన పెళ్ళిని వాయిదాపేస్తూ వచ్చావు. ఇప్పుడిక అలా కుదరదు. మనం తొందరపడాల్సిన సమయమొచ్చింది"

గతుక్కుమన్న రాంబాబు చటుక్కున రాధ చేయి విడిచిపెట్టేశాడు.

"వాట్!? ఇప్పుడేమైంది?"

"ఇప్పటికింకా ఏమీకాలేదుగాని, నువ్వింకా ఇలాగే నానుస్తూ పూర్తుంటే మాత్రం నెమ్మీదకు దక్కను. వాళ్ళు పెళ్ళిసంబంధాలు చూస్తున్నారు మరి."

దరఖాస్తులు కోరబడుచున్నవి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే రిజిస్టరు చేయబడినది.

ఉద్యోగములు: 1. Clerks. 2. Cashiers. 3. Accountants. 4. Fieldman, 5. Field Assistant, 6. Sub Assistant, 7. Field Maistry, 8. Craft Teachers, 9. Sugarcane Assistant

అర్హతలు: 7th Pass, S.S.C., Inter, Degree Pass or Fail.

వేతనము: రూ. 480 ల నుండి రూ. 720 ల వరకు పొందవచ్చును.

పై విద్యార్హతలు కలవారు అగ్రికల్చర్/అకౌంటెన్సీ కోర్సులందు రెగ్యులర్/పోస్టల్ ద్వారా శిక్షణపొంది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షలందు ఉత్తీర్ణులయినవారు పై ప్రభుత్వ ఉద్యోగములలో నియమింపబడుటకు అర్హులు. రెగ్యులర్ విద్యార్థులకు వసతి గృహ హాస్టలు వసతి కలదు.

దరఖాస్తుపారము, పూర్తి వివరములకు 12 రోజులలోగా 6 పదిపైసల స్టాంపులతో క్రింది అడ్రసుకు పంపి పొందవచ్చును.

PRINCIPAL
S.N.A.T. TRAINING INSTITUTE,
ADDANKI-523 201. PRAKASAM DISTRICT (A.P.)

SOUND

డెలివరీ

పోస్ట్‌మాన్ వీరయ్య భార్య హాస్పిటల్‌లో ప్రసవించింది.

నర్స్ పోస్టాఫీసుకి ఫోన్ చేసిచెప్పింది. మీకు అబ్బాయి పుటాడు అని.

"సెకండ్ డెలివరీ కాగానే వచ్చి మా అవిడని ఇంటికి తీసుకు వెళతాను" అన్నాడు వీరయ్య కంగారుగా.

"అమ్మో....అంతవరకూ మీ ఆవిడను హాస్పిటల్‌లో వుంచడానికి వీలుదదు" అంది నర్స్ కంగారుగా అతను పోస్ట్‌మాన్ అని తెలీక.

-గురు (హైదరాబాద్)

"చూడనీ...." తాపీగా అన్నాడు రాంబాబు.

ముల్లుతో గుండెల్లో గుచ్చినట్టనిపించింది రాధకు. "రాంబాబూ!" అంది-బాధగా, బేలగా.

అతనేమీ మాట్లాడలేదు.

"చూస్తున్నాడంచే ఏదో చూస్తున్నాడు గావల్నా లే. తుడిరినప్పటిమాటకదా అనుకుంటున్నావేమో కాదు. రేపే పెళ్ళిచూపులు. ఆ అబ్బాయికి నేను నచ్చితే దాంట. మిగతావన్నీ ముందే సెటిల్ చేసుకున్నారట!"

"ఐసీ...."

"రాంబాబూ!" అరిచింది రాధ కోపంగా.

నవ్వాడు రాంబాబు-అదివరకెన్నడూ రాధ ముందు నవ్వనినవ్వు. "ఆ చూడొస్తున్నవాడికి కళ్ళుంచే వాడికి నువ్వు నచ్చకపోవడంఅంటూ జరగదు. పో-తొందర్లోనే పీ పెళ్ళన్నమాట!"

"రాంబాబూ!" - కంపితస్వరంతో మళ్ళీ అరిచింది రాధ. "ఏమిటి రాంబాబూ, ఏమిటి నువ్వనేది!!!" కుదిపి పట్టుకొని రాంబాబును కుదిపేసింది.

తొణకలేదు రాంబాబు. "ఉన్నమాటే అంటున్నాను. ఇందులో అర్థంకానిదేముంది!" అంటూ, రాధ తన కళ్ళలోకి చూడబోతుంచే ముఖం ప్రక్కకు తిప్పేసుకున్నాడు.

ఉండేలు దెబ్బతిన్న పక్షిలా రాధ విలవిల్లాడిపోయింది. రెండు చేతుల్లో ముఖం దాచుకొని. "అర్థమైంది రాంబాబూ! ఇకెప్పుడు రాగా అర్థమౌతోంది" అంటూ భోరున ఏడ్వసాగింది.

ఎంత చెడ్డా రాంబాబూ మనిషే! అతడి హృదయం పాషాణం మాత్రం కాదు. అందుకే మరక్కడి నిలువలేక వెళ్ళిపోబోయాడు. ఆగి గమనించి తక్కున అతడి చేయి పట్టుకొని నిలుపుచేసిందిరాధ. "వెళ్ళిపోదువులే రాంబాబూ, వెళ్ళిపోదువుగాన్లే. నిన్ను నేనేం కట్టపడేయను కాని వెళ్ళేముందు నాదో ప్రశ్న....జవాబుచెప్పి వెళ్ళు...."

పాతిన రాటలా తల దించుకొని నించుండిపోయాడు రాంబాబు.

"ఏ కారణంవల్ల నేను నీకు వనికిరాకుండా పోయానో తెలుసుకోవచ్చా!" - ఒక్కొక్క అక్షరాన్ని విడివిడిగా ఒత్తిపలుకుతూ అడిగింది రాధ.

ఒక్కొక్క అక్షరం ఒక్కో పిడుగులా గుండెను తాకుతూంచే - ఒకింతసేపటిదాకా అతడేమీ మాటాడలేకపోయాడు. ఆఖరికి అతి ప్రయత్నంమీద గొంతు పెగిలింది. "అయామ్ సారీ రాధా! నా భార్య....నాకబోయే భార్య ఆఘ్రాణితపుష్పం కావడం సహించలేన్నేను"

అంతే....అతడి చెంప ఛెళ్ళున మోగింది! వెనువెంటనే విసవిసా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది రాధ.

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు. చందనం. తులసి. పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు. శిలాజిత్తు. గోరోజనం. దక్షిణావర్తి శంఖము. అదృష్టమును తెచ్చించే శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరంవట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

Shree Jagdamba Bhawan
(A.M.) Sonepat-131 001.

ప్రఖ్యాతి చెందిన!
ఖిబావ్ మిల్లు వారి
★100% పాలియష్టర్ చీరలు.
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకోధావతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★స్కూబు యూనిఫారంలు - వగైరాలకు
విజయ షోరూమ్
ఖిబావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
GD హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ..... విజయవాడ-2.

MeenuMix
● అన్ని పనులకూ పొందేటట్టు
ఏంగల్ బ్లేడ్ అమర్చబడిన
మిక్సి ఇది ఒక్కటే.
● ఇది రెండు స్టెయిన్‌లెస్
స్టీల్ జారులతో కూడినది.
● ఇది 4 స్పీడ్ ఇంచింగ్‌లలో
ఆర్.పి.ఎం. పద్ధతితో
వేగంగా చలించేటట్టు
యోజింపబడినది. నిధానంగానూ,
మధ్యమ, మరియు అతి
వేగంగానూ దీని పరుగు.

మీనుమిక్స్
చేతులకు శ్రేష్ఠతగల జోడి.
Meenu Equipments Coimbatore 641 009
డిస్ట్రిబ్యూటర్స్ (తెలంగాణా & రాయలసీమ)
విజయ్ ఏజన్సీస్ 444/7, యూనివర్సిటీరోడ్, నల్లకుంట,
హైదరాబాదు-44

వివాహాది శుభ కార్యములకు-
విందు భోజనములకు,
ప్రతి నిత్యము మీ ఇంటి వాడుకకు.
నమ్మకమైన
పాత బియ్యం
పరి శుభ్రముగా బాగు చేయబడినవి.
శ్రీ విజయ రైస్ కంపెనీ
[illegible]
ఫోన్ చేసిన వెంటనే హోమ్‌డెలివరి చేయబడును
ఫోన్: 73704

పలావ్, బిరియానికి పనికివచ్చు
సువాసన గల భానుమతి
బియ్యం కూడా లభించును.

ఆమె కనుమరుగయ్యేవరకూ చెంప తడుముకుంటూ కళ్ళార్పకుండా ఆమెనే చూస్తూ నించుండిపోయిన రాంబాబు కాసేపటికి తేరుకున్నాడు. ఆపైన వెంటనే రూమ్‌కి వెళ్ళి, పెట్టే బేడా సర్ది తన వూరికి ప్రయాణమయ్యాడు.

* * *

పదిహేను రోజుల తర్వాత ఊరునుంచి తిరిగొచ్చాడు రాంబాబు.

ఆ సరికి రాధ పెళ్ళి సెటిలై పోయి వుంటుందనీ, ఆమెవల్ల తనకిహ ట్రబులేమీ వుండబోదనీ అనుకున్నాడు. అనుకున్నాడు కాబట్టే తిరిగొచ్చాడు.

ఆ సాయంత్రం రూమ్‌కి తాళంవేసి అతడు బయటికి వెళ్ళబోతుండగా వచ్చిందామె.

రాధ!

రాధేనా ?!....

పత్తా

రంగారావు లుంగీ కొనడానికి బట్టల షాపు కెళ్ళాడు.

సేల్స్‌మన్ రకరకాల లుంగీలు చూపించాడు. అతికష్టంమీద ఓ లుంగీ తీశాడు రంగారావు.

"ఈ లుంగీ బావుంది కానీ ఆ డిజైన్ బాగా లేదు" అన్నాడు రంగారావు.

"కంగారుపడకండీ ... మీరొక్కసారి గట్టిగా వుతికారంటే ఈ డిజైన పత్తా లేకుండా పోతుంది" చెప్పాడు సేల్స్‌మన్.

—గురు (హైదరాబాద్)

ఆమెను చూస్తుంటే—ఆమె రాధ కాదేమోనన్న అనుమానం కలిగింది రాంబాబులో.

రాధ చీరెలు కడుతుంది. కాని ఈమె లంగా ఓణీలో వుంది. రాధకు ఎరుపురంగంటే గిట్టదు, పైగా ఎలర్జీకూడానూ. కాని ఈమె ధరించింది ఎర్ర ఓణీ. రాధది పొడవైన జుట్టు, వాల్జడ వేస్తుంది, అయితే ఈమె జుట్టు కురచగా వుంది, రెండు జడలు వేసింది, వాసనవుండదని రాధ గులాబీలంటే ఇష్టపడదు. కాని ఈమె రెండు జడల్లోనూ రెండు ఎర్రగులాబీలు తొంగిచూస్తున్నాయి.

వేషంబట్టి చూస్తే ఈమె రాధ కాదు! కావడానికి వీల్లేదు.

కాని—రూపం....రాధే, కాదనుకోవడానికి ఎంతమాత్రమూ వీల్లేదు.

"రాధీ" రాంబాబు పెదవులు అప్రయత్నంగా విడివడ్డాయి.

అతడి కళ్ళలోకి సూటిగా చూసిందామె. రెప్ప వాల్చకుండా ఒకింతసేపు అలానే చూస్తూ వుండిపోయింది. చూస్తూ వుండగానే ఆమె కళ్ళలో నీళ్ళు బుక్కొచ్చాయి. చెంపలమీదుగా కన్నీళ్ళు ధారలుకట్టాయి.

కాసేపటి తర్వాత రుమాలుతో కళ్ళద్దుకుంటూ—"మీరు .... మీరు ... రాంబాబుగారు కదూ ?" అందామె తడబడుతున్న కంఠంతో.

అయోమయంగా, వెర్రివాడిలా ఆమెకేసి

సర్వీసు ఉచితం
ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్లకు
Prestige
(కంపెనీ విడిభాగములు లభించు చోటు)
మెయిన్ డీలర్లు: ఫోనోవిజన్ ఏలూరురోడ్డు, విజయవాడ-2

నూతన యవ్వనం పొందండి.
జీవితసుఖములేనివారు.నరములబలహీనతధాతు
బలహీనతలనుతొలగించుకొనిసర్వవిధములశక్తిని.
వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందమ
నుభవించవచ్చును.ఇతరచికిత్సలవలనప్రయోజన
ముపొందకవిసుగుచెందినవారుసర్వవిధములసం
పూర్ణసుఖముపొందుచున్నారు.దీర్ఘరోగములకుచర్మవ్యాధుల.
కుసెక్సుబలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధి.
పొందినసెక్స్‌స్పెషలిస్ట్.
కవిరాజ్ డా॥ డి.హనుమంతరావు, L.I.M.S
మహంకాళీవీధి, సికింద్రాబాదు.
సంప్రదించువేళలు:ఉదయం8నుండి12వరకు,మరియుపగలు3నుండి.
రాత్రి7వరకుఆదివారంఉదయం8నుండి12వరకు.
సలహాఫీజు:రూ॥10లు.మందులచార్జీలుప్రత్యేకం.
ప్రతినెల 4.5 తేదీల్లో విశాఖపట్టణంహోటల్‌ఊటీ.
డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.

హత్య

కోర్టులో హత్య కేసు విచారణ జరుగుతోంది.

న్యాయరు లోకనాధం ముద్దాయిని ప్రశ్నలు వేస్తున్నాడు.

"నువు ఎందుకి హత్య చేశావ్ ?"

"అతను చావాలని..."

ఆతన్ని ఎందుకు చంపాలనుకున్నావ్ ?"

"హత్య చేద్దామని..."

—ఐ. ఎ. విక్టర్ బాబు (రాజమండ్రి)

చూస్తోన్న రాంబాబుకి జవాబు చెప్పాలన్న స్పృహే లేదు.

"రాంబాబంటే మీరేనా ?"—ఆమె మళ్ళీ అడిగేసరికి ఒంటిమీదికి తెలివి తెచ్చుకొని, ఔనన్నట్టుగా తలూపాడు.

ఆమె క్షణమైనా ఆలస్యం చేయకుండా భుజానికి వ్రేళ్ళాడుతున్న వేనిటీబాగ్ తెరిచి, పొడవాటి కవరొకటి పైకి తీసి అతడిచేతిలో పెటి, కన్ను మూసి తెరిచేలోగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

నిశ్చేష్టుడైన రాంబాబు చాలాసేపటిగ్గాని తేరుకోలేకపోయాడు.

బయటికి వెళ్ళాలన్న ఆలోచనకు స్వస్తి చెప్పి, తాళంతీసి రూమ్‌లోకి వెళ్ళి మంచం మీద వాలిపోయి, ఆమె ఇచ్చిన కవర్‌ని ఓపెన్ చేశాడు.

రెండొకదస్తూరితోనూ, ఒకటొకదస్తూరితోనూ—ఒకదానికొకటి జతపర్చబడి మూడు ఉత్తరాలున్నాయి అందులో.

మొదటిది—

నా ప్రాణంలో ప్రాణం రాంబాబుకి,

రాంబాబూ ! నేను నిన్నెంతగా ప్రేమించానో – వర్ణించి, వివరించి, నీ మనసుకు హత్తుకునేలా వ్రాయడానికి నేను రచయిత్రిని కాను. ఏదో నాకు చేతనైనట్టుగా వ్రాసుకుపోతే నువ్వు ఇప్పటికైనా నా ప్రేమను గుర్తిస్తావో, లేదో ; గుర్తించి నా కోసం కడసారిగా ఓ కన్నీటి బొట్టయినా రాలుస్తావో, లేదో ;—అనుమానంగానేవుంది నాకు.

ఈ ప్రపంచంలో ఇంతవరకూ ఎవ్వరూ ఎవ్వర్నీ ప్రేమించనంతగా నేను నిన్ను ప్రేమించానంటే – అది అతిశయోక్తికాదు. నిజం, రాంబాబూ : నిజంగా ప్రేమించాను నిన్ను. నువ్వే నా ప్రాణంగా భావించాను. అందుకే అడిగిందే తడవుగా నీకు నా సర్వస్వాన్నీ ధారపోశాను. తప్పని తెలిసికూడా. ఆ తప్పు నా ప్రియాతిప్రియమైన రాంబాబుకి ఆనందాన్నిస్తోందికదా అన్న వెర్రి ఆనందంతో ఆక్షణాన్న కళ్ళు మూసుకుపోయాయి. బహుశా నువ్వు దాన్ని నా కండకావరంగా భావించి వుండవచ్చు. అవునా ?

రాంబాబూ ! నన్నెంతగానో ప్రేమిస్తున్నట్టు నటించావు నువ్వు. నీ ప్రేమంతా నిజమేనని భ్రమసి, మురిసిపోయాన్నేను. ఆఖరి క్షణం వరకూ నీ లోనినటుణ్ణి గుర్తించలేకపోయాను. తీరా గుర్తించేక, ఒక్కసారిగా నువ్వు నన్ను తిరస్కరించేక, ఎంతో ఎత్తు నుండి క్రిందపడి తునాతునకలై పోయిన అద్దంలా నా హృదయం చిన్నాభిన్నమైపోయింది. నా ప్రాణమనుకున్న నువ్వే నన్ను కాదన్నాక- ఇంక ఈ జీవితం దేనికి చెప్పు ! అందుకే ఈ లోకం నుండి శాశ్వతంగా నిష్క్రమిస్తున్నాను.

నీవల్లే ఆఘ్రాణిత పుష్పాన్ని అయ్యాన్నేను. 'ఆకారణంగా' నేను నీకు పనికిరాకుండా పోయానంటే....నిజంగా-రాంబాబూ నువ్వెంత ద్రోహివి !!.... నువ్వు నా కింత ద్రోహం చేస్తావని కలలో కూడా వూహించలేదు నేను. నా ప్రియమైన రాంబాబును ఓ ద్రోహిగా గుర్తించడానికి- ఆనాడు... నువ్వు నన్ను తిరస్కరించిన నాడు- నా మనసెంతగా బాధ పడిందో నీకు తెలుసా రాంబాబూ ?

డా॥ పి. వి. కె. రావ్, B.A.

వైదికవిద్వాన్ వైద్యవిచారణ. ఎక్స్ పెషలిస్టు. వివాహము వాయిదా వేయనవసరములేదు.

నూస్యప్రయోగం పరమం. బలహీనత క్రమక్రమంగా మూలకు ఆయుర్వేదచికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

బి. బి. రోడ్, 700-తెనాలి

ఫోన్ : 1010.

Suvarna Agencies Vijayawada

తెల్ల వెంట్రుకలు

ఇక అవసరంలేదు. మాఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపుతోనికిమారిస్థిరంగావుంటాయి మెదడును చలవరిచి. జ్ఞాపకశక్తిని వృద్ధిచేస్తుంది. మెదడుతో పనిచేసేవారికివరప్రసాదిని పూర్తికోర్సు చికిత్సకు ధర రు. 80/- పోస్టేజి. పాకింగ్ అదనం.

తెల్ల మచ్చలు

మాచికిత్స ప్రారంభించినవెంటనే మచ్చలరంగులో మార్పు కన్పిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తిజబ్బు పూర్తివివరాలు వ్రాసి ఉచితమందు పార్శిల్ పొందండి.

ప్రైవేట్ జబ్బు

వ్యవస్థ స్థలనం ఉన్నట్టువుండి అరచుట శుక్లనష్టం దురలవాట్ల వల్ల కలిగే ప్రమాదకర వ్యాధులలో బాధపడుతున్నారా ? విజయవంతంగా చికిత్సకు పూర్తి వివరాలు పంపండి.

SHYAM AYURVED BHAVAN (5)

P.O. Katri Sarai (Gaya) 805 105

అన్ని రకముల కాలిక్యులేటర్లు :

సోనో విజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

* ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు కలదు.

పోసిలే.... జరిగిందేదో జరిగిపోయింది. ఇంక విన్నేమీ అనను. అంతా నా ఖర్మగా భావిస్తాను. నిన్ను దూషించడానికి నా మనసు సుతరామూ అంగీకరించడం లేదు.

మరైతే చచ్చేదానివి రావకుండా ఈ పోదంతా వ్రాసి నన్ను విసిగించడం దేనికి?- అని తిట్టుకుంటున్నావు కదు రాంబాబూ? తిట్టుకోకు. ఇంక నిన్ను అటేపేపువిసిగించనులే....

నెనంటే నీకు ప్రేమ లేకపోయినప్పటికి ఇన్నాళ్ళ మన సాహచర్యంవల్ల- నీలోఏమూలనైనా నా పట్ల పిసరంత జాలీ, అభిమానం దాగి వుండకపోవని నమ్ముతున్నాను. ఆ నమ్మకంతోనే కడసారిగా నిన్నో కోరిక కోరుకుంటున్నాను. తీరుస్తావా రాంబాబు?

"ఆ చూపేవాడికి కబ్బుంటే నువ్వు వాడికి నచ్చకపోవడ మంటూ వుండదు" అన్నావు సువ్వానాడు. అంటే- నా రూపం నీకూ నచ్చి నట్టేగా? ఎటొచ్చీ నాలో నీకు నచ్చనిది నేను అభ్యర్థిత పుష్పాన్ని కావడం ఒక్కటే, అవునా? అదే నిజమైతే....

రాంబాబూ! నాకో చెల్లెలుంది. దాని వేడి రాజీ మామ్మూర్తులా వస్నే పోరి వుంటుంది. నన్ను నీదాన్ని కాకుండా చేసిన "డిస్ క్వాలిఫికేషన్" రాజీకి లేదు. కాబట్టి దాన్ని పెళ్ళి చేసుకోవడానికి నువ్వు సంశయించనక్కర్లేదు. దాన్ని పెళ్ళి చేసుకోగలవా రాంబాబూ?

నాకు దక్కని నా ప్రియాతి ప్రియమైన రాంబాబు వేరొకరికి కాకుండా నా ముద్దుల చెల్లెలికే దక్కితే నా ఆత్మకు కొంతి లభిస్తుం దేమో నన్న ఆశతో నిన్ని లా కోరుకుంటు న్నాను. ఆపైన నీదయ. శెలవు.

వచ్చే జన్మలోనైనా నీ భార్య నయ్యే అదృష్టం లభిస్తుందని ఆశిస్తూ... ఆ ఆశతోనే కన్నుమూస్తున్న ఓ అభాగ్యురాలు....

—రాధ.

రెండవది—

ప్రియమైన చెల్లెలి రాజీ,

నీ అక్క రాధ కడసారిగా దీవించి వ్రాయు నది...

పూర్....

"టీ ఇంగీసు అర్థంకావడంలే దండీ.... మరీ అంత పూర్ ఇంగ్లీసు మాటాడితే ఎలా? పరిగ్గా మాట్లాడండి..." అంది టెలిఫోన్ ఆపరేటర్.

"నేను ఇగీసువాడినేనమ్మ.... నా మాతృభాష ఇంగ్లీషే.... నా భాష నే పూర్ ఇంగ్లీష్ అంటే ఎలా?...." వాపోయాడు ఫోన్‌లో పెద్ద మనిషి.

—గురు (హైదరాబాద్)

రాజీ,

ఏ కారణంగా నేను ఆత్మహత్య చేసుకుం టున్నానో అమ్మా నాన్నలకు వ్రాసిపెట్టినచిత్ర



బోర్డు

డా. కైలాసం నేం బోర్డు రాయిద్దామని పెయింటర్‌ని పిలిపించాడు.

అతన్ని ఇలా రాయమన్నాడు.

డాక్టర్ డి. కైలాసం.

ఆ తరువాత పెయింటర్ రాసిన బోర్డు ఇలా వుంది.

'డాడి. కైలాసం'

—ఐ. ఎ. విక్టర్‌బాబు (రాజమండ్రి)

రంలో వివరంగా వ్రాశాను. కనుక ఆ విషయంలో ప్రత్యేకించి నీకు వ్రాయవలసింది ఇంకేమీ లేదు. పోతే.... ఇందులో జతపర్చిన ఉత్తరాన్ని రాంబాబు గార్కి అందజేయవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ ఆఖరి హత్యకు కారకులు కదావి- అయినా కోపంతో- ఈ ఉత్తరాన్ని ఆయనకు అందజేయకుండా చింపివేయొద్దు. దయచేసి నువ్వు చదవకుండా ఆయనకు అందజేయి.

ఒకవేళ నా ఉత్తరం అందుకున్నాక ఆయన గనక నిన్ను వివాహం చేసుకుంటానని కోరితే నువ్వు ఆభ్యంతరం చెప్పవద్దు. ఆయన భార్యగా నువ్వు తప్పకుండా సుఖపడతావు అనమ్మకం నాకుంది. ఇది నీ అక్క కడసారి కోరిక. నా ఆఖరు కోరిక తీర్చక తప్పదు తీరుస్తావు కదూ;

ఆరోగ్యవతివి....

నీ అక్క—రాధ.

మూడవది—

డియర్ మిస్టర్ రాంబాబూ!

చదవొద్దని మా అక్క కోరినప్పటికీ, మీ సుహృదభిలాషిణి అయిన నేను మీకు కొన్ని ముఖ్యవిషయాలు తెలియజేయాలని ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. మా అక్క అమాయకురాలు. కాబట్టి మీ దౌష్ట్యానికి బలైపోయింది.

పెరిమూలబంధీనత
ధాతుదౌర్బల్యము వీర్య
నష్టము, సుఖదాంపత్య
జీవితమునకు ఉత్తమ
చికిత్స సుఖవ్యాధులు
చర్మవ్యాధులు మొద
లగు దీర్ఘ వ్యాధులకు
సంప్రదించండి.

అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)

ప్రతినెలా ఐదవ హోటల్ మయూరి (శేషమహల్ లాడ్జి)లో 23 24 25 తేదీలలోనూ వెలూరు అజంతా లాడ్జి బ్రాంకురోడ్‌లో 3.4.5.6 తేదీలలో క్యాంపు కలదు. సంప్రదించండి.

అశోక్ క్లినిక్

ఏలూరుకాలువపద్ద విజయవాడ-2.



మీరొక గోముఖవ్యాఘ్రమని తెలిసినమీదట కూడా రెండో తప్పిదంగా నన్ను వివాహం చేసుకోవాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నదంటే.... మీ తిరస్కృతి వల్ల ఆఖరి క్షణాల్లో దానికి మతి భ్రమించిందేమో నని నాకు అనుమానంగా వుంది. లేకపోతే తన నిండు జీవితాన్ని బలితీసుకున్న మిమ్మల్ని నా భర్తగా నేనెలా అంగీకరించగలననుకొంది?.... మా అక్క ఆత్మ క్షోభించినా సరే. కలలో కూడా అది జరగని మాట.

మా అక్క ఉత్తరాన్ని ఆసరాగా తీసుకుని విచ్చిపిచ్చి వేషాలు వేస్తారేమో! మా అక్కలా మీ దౌష్ట్యానికి బలైపోవడానికి నేను తనలా అమాయకురాల్ని కాను. నాజోలికి రాకుండా వుండడం మీ ఆరోగ్యానికి ఎంతైనా మంచిది. ముందుగానే చెబుతున్నాను జాగ్రత్త వహించండి.

మీ పట్ల గల వెర్రి ఆరాధనవల్ల అక్కయ్య మిమ్మల్ని క్షమించగలిగిందేమోగాని.... ఆ భగవంతుడు మీ రామెకు చేసిన ద్రోహాన్ని క్షమిస్తాడని మాత్రం అనుకోకండి. తప్పకుండా అంతకంగా అనుభవించి తీరతారు మీరు.

రాణి.

మూడు ఉత్తరాలూ చదవడం ముగించిన రాంబాబు మనసులో వర్ణనాతీతమైన సంఘర్షణ చెలరేగింది.

తన తప్పును తాను రియలైజ్ చేసి వచ్చాత్తాపంతో దహించుకుపోయాడు రాంబాబు.

పశ్చాత్తాపం పాపి హృదయాన్ని కడిగిన ముత్యంలా మారుస్తుంది.

రాణిని వివాహమాడి, రాధ కడసారి కోర్కెను నెరవేర్చి, తద్వారా తాను మూటగట్టుకున్న పాపభారాన్ని కొంతైనా తగ్గించుకోవాలని నిశ్చయించుకున్నాడు రాంబాబు. ఆలస్యం చేయకుండా రాణిని వెతుక్కుంటూ వెళ్ళాడు. ఎలాగోలా ఆమెను ఒంటరిగా కలుసుకోగలిగాడు.

మొదట ఈసడించి పారేసింది రాణి.

ప్రాధేయపడ్డాడు.

ససేమిరా ఒప్పుకోనంది.

ప్రాకులాడాడు. ఆత్మాభిమానాన్ని చంపుకుని కన్నీళ్ళతో అర్థించాడు.

బాధ

"నేను నవ్వగానే ఎదుటివారు నవ్వకపోతే నాకెంతో బాధగా వుంటుంది- ఏం చెయ్యాలి?" అంది సుశీల, రాణితో.

"అయితే ఇకనుండీ అద్దం ముందు నిలబడి మాత్రమే నవ్వుతూ వుండు..." అంది రాణి.

గురు (హైదరాబాద్)

ఎట్టకేలకు "ఊఁ" అంది రాణి.

"మా అక్కను బలితీసుకున్న రాంబాబు మీరేనని తెలిస్తే మా వాళ్ళు మన పెళ్ళికి సుతరామూ అంగీకరించరు. విజయంగా మీరు పశ్చాత్తాపం చెంది మా అక్క ఆత్మశాంతి కోసమే నన్ను పెళ్ళి చేసుకోదలచినట్టైతే– చెల్లెలిగా



విత్ ప్లెజర్

"ఏమోయ్, కాస్త కాఫీ ఇవ్వవోయ్" ఉషారుగా అరిచాడు కోదండం

"విత్ ప్లెజర్..." అంది కోమలి.

"వోయ్...వోయ్ ప్లెజర్ కాదు, కాఫీలో వంచదార కలపాలి" అన్నాడు కోదండం.

—గురు (హైద్రాబాద్)

ఆమె కడవటి కోర్కె తీర్చాల్సిన బాధ్యత నా మీద కూడా వుంది కాబట్టి పెద్దల ప్రమేయం లేకుండా మనిద్దరం వెంటనే పెళ్ళి చేసుకుందాం. లేకుంటే అవకాశం చెయ్యి దాటిపోవచ్చు. సరేనా?" అంది, "ఊఁ" అన్నవెంటనే.

"సరే" నన్నాడు రాంబాబు.

ఆలస్యం చేస్తే రాణి మనసు ఎక్కడమారుతుందో అన్న భయంతో—కొంతమంది మిత్రుల సాయంతో త్వరత్వరగా ఏర్పాట్లు ముగించి ఆరోజు సాయంత్రమే రాణిని గుళ్ళో పెళ్ళాడేసాడు రాంబాబు.

జరిగింది చెప్పి, క్షమాభిక్ష నర్థించి. ఆశీస్సులు పొందడానికై వధూవరులిద్దరూ రాణి తల్లిదండ్రుల వద్దకు వెళ్ళారు.

అప్పుడక్కడ రాంబాబు తెలుసుకున్న నిజం—అతణ్ణి కొయ్యబారిపోయేటట్టు చేసింది.

అదేమిటంటే—

రాధ ఆత్మహత్య చేసుకోవడం కేవలం కల్పితం!

రాధకు రాణి అనే చెల్లెలుండటమూ కల్పితమే!!

* * *

నిజంగా మీరు చాలా అమాయకులండీ! తొందరపాటే తప్ప ఆలోచనన్నది ఏకొంచెం కూడా లేదు మీలో....ఇలాగైతే కష్టం" అంది రాధ నవ్వుతూ.

"ఏం—ఇపుడేమొచ్చింది నష్టం?" అన్నాడు రాంబాబు ఆ నవ్వులో పువ్వులేరుకుంటూ.

Numa fans



ఇతర రకాల బేబుల్, వెదెన్డర్, ఎగ్జాస్ట్ వాల్మౌంటింగ్

పంపిణీదారులు:

జ్యోతి మార్కెటింగ్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్

5-4-187/7 మొదటిఅంతస్తు, కార్వాన్ మైదాన్ ఎం జి. రోడ్, సికింద్రాబాద్-500003.

ఫోన్ : 74605